జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 4 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 278 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం: సంకటహర చతుర్థి, సూర్యోదయం: 5:30 సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 9:08 చంద్రాస్తమయం: 8:04 తిథి: బహుళ తదియ ఉ. 8:53 వరకు, తదుపరి చవితి నక్షత్రం: శ్రవణం ఉ. 10:16 వరకు, తదుపరి ధనిష్ఠ యోగం: విష్కంభం సా. 4:12 వరకు, తదుపరి ప్రీతి, కరణం: భద్ర ఉ. 8:53 వరకు, తదుపరి బవ రా. 9:14 వరకు, తదుపరి బాలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



# కాంగ్రెస్‌లో కోల్డ్‌వార్

## ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



**వచ్చే ఎన్నికల్లో పోటీకి ఇప్పటి నుంచే పావులు కదుపుతున్న నేతలు**

**మనోహర్‌రెడ్డి పరిగికి వెళ్తారంటూ ప్రచారం..**

**బయ్యని మనోహర్‌రెడ్డికే మళ్లీ టికెట్ అంటూ ఆయన వర్గం ప్రచారం**

**మనోహర్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారంటూ ఎమ్మెల్సీ వర్గం విస్తృత క్యాంపెయిన్**

**బీఆర్ఎస్‌లో చేరేందుకు మహేందర్‌రెడ్డి విఫల యత్నం?**

**కాంగ్రెస్ నుంచే పోటీ చేసేలా పక్కా వ్యూహంతో ముందుకెళ్తున్న వైనం**

వికారాబాద్

తాండూరు నియోజకవర్గ కాం గ్రెస్‌లో ఆధిపత్య పోరు మొదలైంది. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేండ్లు ఉన్నా ఇప్పటి నుంచే వచ్చే ఎన్ని కల్లో బరిలో నిలిచేందుకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి–ఎమ్మెల్యే బు య్యని మనోహర్‌రెడ్డి మధ్య నువ్వా –నేనా..? అన్నట్టు పోటీ మొదలైందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్నది. తాండూరు సెగ్మెంట్ లో దాదాపు 20 ఏండ్లపాటు ఏకచత్రాధిపత్యంలా వ్యవహరించిన పట్నం మహేందర్‌రెడ్డి గత ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి పోటీ చేయలేదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేయకుంటే మహేందర్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇక ముగిసినట్లేనన్న ప్రచారంతో రానున్న ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ నుంచి టికెట్ తెచ్చుకునేలా శతవిధాలా యత్నిస్తున్నట్టు ఆయన వర్గం నాయకుల ద్వారా తెలిసింది. అందుకోసం ఇప్పటి కే వ్యూహాలను పదునుపెట్టినట్టు సమాచారం. కాగా, ఆయన బీఆర్ఎస్‌లో చేరేందుకు యత్నించగా.. ఆ పార్టీ నో చెప్పినట్టు ప్రచారమూ ఉన్నది. అంతేకాకుండా మనోహర్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం నుంచి ఏదో ఒక పార్టీ నుంచి పోటీ చేస్తారన్న ప్రచారాన్ని ఎమ్మెల్సీ వర్గం సెగ్మెంట్‌లో జోరుగా ప్రచారం చేస్తున్నట్టు చర్చ జరుగుతున్నది. మరోవైపు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్న మహేందర్‌రెడ్డి వర్గం నాయకులకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తున్నది. తాండూరు ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా ఉంటూ వస్తున్న మనోహర్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి వ్యూహాలకు చెక్ పెడుతున్నట్టు కూడా ప్రచారం జరుగుతున్నది. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి కూడా ముఖ్యమంత్రి రేవంత్‌తో సన్నిహితంగా ఉంటున్నా టికెట్ వరకు వస్తే ఇరువురిలో ఎవరి వైపు సీఎం మొగ్గు చూపుతాడనే దాని పై ఇద్దరు నాయకుల్లోనూ టెన్షన్ నెలకొన్నది. తాండూరు ఎమ్మెల్యేగా గెలిచిన మనోహర్‌రెడ్డిని వచ్చే ఎన్నికల నాటికి తన సొంత

- మిగతా 2లో

# ఘనంగా "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం

దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో పాపిరెడ్డి నగర్‌లోని రెయిన్‌బో స్కూల్ ఆధ్వర్యంలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి, రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సునీత, లక్ష్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మి, ఎంటమాలజీ విభాగానికి చెందిన నరేష్, వైద్యాధికారి నాగేష్, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




# తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం




తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి క్యాంపస్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, తెలుగు సంస్కృతి పరిరక్షకులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. విద్యార్థులు క్యాంపస్‌లో శాంతియుతంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, దాదాపు 30 మందికి పైగా పోలీసులు లాఠీలతో క్యాంపస్‌లోకి ప్రవేశించి మోహరించారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. "మేము విద్యార్థులమా? లేక రౌడీలు, కబ్జాదారులు, సంఘవ్యతిరేక శక్తులమా?" అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ వ్యక్తికి మద్దతుగా వ్యవహరించడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.

# సర్‌పై అప్రమత్తత అవసరం

**రేపు జూబ్లీహిల్స్ సర్వసభ్య సమావేశం**

**హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**నియోజకవర్గ ఇన్‌చార్జి మాగంటి సునీతాగోపీనాథ్**



జూబ్లీహిల్స్:

సర్‌లో అర్హుల ఓట్లు తొలగకుండా.. అప్రమత్తంగా ఉంటే రానున్న ఏ ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ విజయం తథ్యమని బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాగంటి సునీతాగోపీనాథ్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌తో పాటు బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు తదితర అంశాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించే జూబ్లీహిల్స్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాగంటి సునీతా గోపీనాథ్ మాట్లాడారు. ఎస్ఐఆర్‌లో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా చూడాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్న సర్వసభ్య సమావేశంలో కార్యకర్తలకు, నాయకులకు కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ డివిజన్లకు చెందిన సీనియర్ నాయకులు కృష్ణమోహన్, చంద్రశేఖర్, అప్పూఖాన్, నవీన్ పోగుల, ఆనంద్, మధు, సల్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, రామకృష్ణ, చిన్నరమేశ్, అజయ చౌదరి, అమ్మాజీ, ఫహీం తదితరులు పాల్గొన్నారు.

# ఏపెక్స్ నేషనల్ స్పెల్ బీ 2025-26

## ఆవే మరియా పాఠశాల విద్యార్థుల జయకేతనం

### 24 అవార్డులతో మెరిసిన ప్రతిభ






**ఉప్పల్,జూలై 3,(ప్రజా జ్యోతి)** ఉప్పల్ మండలం రామంతాపూర్ (సీబీఎస్ఈ) ఆవే మరియా పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక 'ఏపెక్స్ నేషనల్ స్పెల్ బీ 2025-26' పోటీలలో అద్భుతమైన విజయాన్ని సాధించి పాఠశాల కీర్తిని చాటారు. అసాధారణమైన పదజాల నైపుణ్యాలను, భాషా ఖచ్చితత్వాన్ని ప్రదర్శిస్తూ ఈ పోటీల్లో విద్యార్థులు మొత్తం 24 ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుని చారిత్రాత్మక రికార్డు సృష్టించారు. ఈపోటీలలో రాష్ట్ర స్థాయి విభాగంలో 29,047 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో రామంతాపూర్ ఆవే మరియా పాఠశాల నుండి 13 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అలాగే, జాతీయ స్థాయి విభాగంలో 42,705 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో కూడా ఆవే మరియా పాఠశాల నుండి 13 మంది విద్యార్థులు విజేతలుగా నిలవడం విశేషం. దేశంలోని వేలాది మంది స్పెల్లర్ల తో పోటీపడి ఆవే మరియా విద్యార్థులు ఈ అగ్రస్థానాలను దక్కించుకోవడంలో వారి అధునాతన ధ్వని శాస్త్ర జ్ఞానం ఒత్తిడిని అధిగమించే నైపుణ్యం కీలకపాత్ర పోషించాయి. విద్యార్థుల ఈ విజయానికి క్రమబద్ధమైన వారి సాధన మాక్ స్పెల్లింగ్ బీలు ప్రధాన కారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ముఖ్యంగా పాఠశాల ఇంగ్లీష్ విభాగం అందించిన వ్యూహాత్మక శిక్షణ నిరంతర మార్గదర్శకత్వం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. ఈ అద్వితీయ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కె. జయ ప్రతాప్ హర్షం వ్యక్తం చేశారు. డిజిటల్ యుగంలో కేవలం అక్షరాలను దిద్దడమే కాకుండా పదాల వెనుక ఉన్న అంతరార్థాన్ని వాటిలోని అంతర్లీన శక్తిని అర్థం చేసుకోవడమే నిజమైన మేధస్సు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన ఈ ఘనత కేవలం ఒక అవార్డు మాత్రమే కాదని, అది వారి అంకితభావానికి విశ్లేషణాత్మక ఆలోచనలకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. ఆవిష్కరణల వైపు అడుగులు వేస్తూ, భాషా నైపుణ్యాన్ని ఆయుధంగా మలుచుకుని విద్యార్థులు సృష్టించిన ఈ విజయం, పాఠశాల విద్యా ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ఆయన అభిప్రాయపడ్డారు. యాజమాన్యం సిబ్బంది సమష్టి కృషితో, విద్యార్థుల అంకితభావంతో సాధించిన ఈ విజయ పర్వం పాఠశాల ప్రాంగణంలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

# జీవో 641 రద్దు చేసే వరకు డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం ఆగదు

డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు ప్రెస్ మీట్

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌పై బీఆర్ఎస్ కార్యాచరణ ప్రారంభం



**కొత్తూర్ జులై 03 (ప్రజా జ్యోతి)** సిద్దాపూర్ గ్రామంలో జీహెచ్ఎంసీ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం (డంపింగ్ యార్డ్) ఏర్పాటు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.641పై భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించేందుకు డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ లో ప్రెస్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరు కానున్నట్లు డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు,బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, మీడియా సోదరులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ హాజరు కావలసిందిగా వారు కోరారు.

# ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర

## వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లో డేంజర్ వైర్ల సమస్యను పరిష్కరించిన ఆకారపు అరుణ్ పటేల్






**ఉప్పల్, జులై 3,(ప్రజాజ్యోతి):** 2016 లో ఒకరికి విద్యుత్ షాక్ తగిలి ఒకరు మరణించారు, మరొకరికి కాలు తీసేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 30 లక్షల కేబుల్ వైర్ పనులు ప్రారంభం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కాలనీ ప్రజలు గత కొన్నేళ్లుగా ఓ పెను ప్రమాదపు నీడలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతికారు. కాలనీ బస్‌స్టాప్ నుండి, బస్‌స్టాప్ గల్లీ కింద ఉన్న గుడిసె హోటల్ వరకు వెళ్తున్న 500 ఫీట్ల 11కేవీ ప్రధాన ఎలక్ట్రిక్ వైర్ల వల్ల ఇక్కడి ప్రజలు నిరంతరం షాక్‌లకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రమాదకర వైర్ల కారణంగా

**గత ప్రభుత్వాల నిర్లక్ష్యం**

ఈ ఘోరమైన సమస్యను గత ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు అధికారులతో మాట్లాడి 16 లక్షల రూపాయల అంచనా (ఎస్టిమేషన్ ) వేయించారు. కానీ ప్రభుత్వ సహకారం లేకపోవడంతో.. 50% ప్రజలు, 50% ప్రభుత్వం భరించాలంటూ అప్పటి అధికారులు చెప్పడంతో ఆ పని అక్కడితోనే నిలిచిపోయింది. ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినప్పటికీ, అక్కడ కూడా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదు, పని ముందుకు సాగలేదు. కాంగ్రెస్ నాయకత్వం లో చొరవ-యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి,కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ దీనస్థితిని స్థానికులు మన యువ నాయకుడు, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన అరుణ్ పటేల్ మన ప్రియతమ నాయకుడు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడటం జరిగింది. సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, చెప్పిన వెంటనే యుద్ధప్రాతిపదికన 30 లక్షల రూపాయల కొత్త ఎస్టిమేషన్‌తో పనులను శాంక్షన్ చేయించి,ఆ పనులను విజయవంతంగా పూర్తి చేయించారు. ఎన్నో ఏళ్లుగా కాలనీని పట్టిపీడిస్తున్న ఈ ప్రమాదకర సమస్యకు శాశ్వత ముగింపు పలికారు. దశాబ్దాల నాటి సమస్యను తీర్చి, తమ ప్రాణాలకు రక్షణ కల్పించినందుకు గాను కాలనీ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. తమ విన్నపానికి తక్షణమే స్పందించి పనులు శాంక్షన్ చేయించిన మందమూళ్ళ పరమేశ్వర్ రెడ్డి కి, అలాగే నిరంతరం ప్రజల్లో ఉంటూ పనులను దగ్గరుండి పూర్తి చేయించిన యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ కు కాలనీ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ పని పూర్తి కావడానికి సహకరించిన విద్యుత్ శాఖ డి ఈ సుబ్బారావు ఏ డి ఈ రవీందర్ రెడ్డి కి, ఏ ఈ లావణ్య కు , లైన్ ఇన్స్పెక్టర్లకు కార్మికులకు అరుణ్ పటేల్ కు కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళలు కాలనీ వాసులు అందరు పాల్గొన్నారు

# రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్

డిజిపి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,జులై 3,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీవీ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామంతాపూర్ డివిజన్‌లో సుమారు లక్ష మంది జనాభా నివసిస్తున్నారని, ప్రస్తుతం ఈ ప్రాంతం ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉండటంతో సమర్థవంతమైన పోలీసింగ్ నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అలాగే హబ్సిగూడ పరిధిని రామంతపూర్ కి మార్చాలని వివరించారు. విస్తారమైన భౌగోళిక పరిధి, పెరుగుతున్న జనాభా, మాదకద్రవ్యాల కార్యకలాపాలు సంఘవ్యతిరేక శక్తుల నియంత్రణకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ అవసరం ఉందని తెలిపారు. రామంతాపూర్ డివిజన్ కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే నేర నియంత్రణ, నిఘా వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన కొత్త పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని డీజీపీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# అర్హులు ఎవరు ఓటు హక్కును కోల్పోవద్దు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్

### ఓటరు జాబితా సవరణకు అంతా సహకరించాలి

### గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా



**కొత్తూర్ జులై 03 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు అంతా సహకరించాలని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా శుక్రవారం కొత్తూరు మండలంలోని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ హాజరై ఇంటింటా తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఓటర్లు ఫారాలను ఎలా నింపాలో తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అనర్హులు ఎవరు ఓటరు జాబితాలో నమోదు కాకుండా అర్హులంతా నమోదయ్యేలా అర్హులు ఎవరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా సర్ ప్రక్రియ దోదపడుతుందన్నారు. ఫారాలను సేకరించడానికి బిఎల్వోలు ఇళ్లను సందర్శిస్తారని చెప్పారు. రెండు పారాలలో బిఎల్వో లు ఒక ఫారాన్ని ఓటర్ల వద్దే ఉంచి మరోపారాన్ని సేకరిస్తారని ఆయన చెప్పారు. ఈ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్,వార్డ్ సభ్యులు గట్టు లక్ష్మి చంద్రయ్య,మైలారం దేవేందర్, పెండ్లిమడుగు అరవింద్ గౌడ్, మాజీ సర్పంచ్ మైలారం మనీల సంజీవ,డీలర్ రాజు,కాంగ్రెస్ నాయకులు మైలారం విశాల్, మల్కాపురం మల్లేష్,కాసారం రాజు,మధుసూదన్ రెడ్డి,కుమ్మరి యాదయ్య,మైలారం జంగయ్య, బెస్త కృష్ణ,సాకలి నవీన్,మైలారం సంపత్,మైలారం దయాకర్, మైలారం కుమార్,మైలారం అశోక్,గుండు సతీష్,వడ్డే హనుమంతు,ఉప్పల వెంకటేష్, మైలారం జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లి ఘోరీ నగర్‌లో డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్ లీకేజీ

## వృథాగా పోతున్న మంచినీరు

రోడ్డుపై నిలిచిన నీటితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**బోయిన్ పల్లి,జూలై 3.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి పరిధిలోని ఘోరీ నగర్ ప్రాంతంలో డ్రింకింగ్ వాటర్ మెయిన్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా విలువైన తాగునీరు భారీగా వృథా అవుతోంది. ఇటీవల చేపట్టిన అండర్‌గ్రౌండ్ పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతినడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు స్థానికులు తెలిపారు. లీకేజీ కారణంగా రోడ్డంతా నీటితో నిండిపోవడంతో వాహనదారులు, పాదచారులు, స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీరు నిరంతరం వృథాగా ప్రవహిస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని కాలనీ వాసులు ఆరోపించారు. వెంటనే స్పందించి పైప్‌లైన్ లీకేజీని మరమ్మతు చేసి తాగునీటి వృథాను అరికట్టాలని వారు కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# సిద్దాపూర్ ప్రభుత్వ భూముల బదిలీ జీవో 641ను వెంటనే రద్దు చేయాలి

కొత్తూర్ మండల గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఆర్డినేటర్ షైక్ హనీఫ్



**కొత్తూర్ జులై 03 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 252, 258,361 పరిధిలోని 86 ఎకరాల ప్రభుత్వ భూమిని జీహెచ్ఎంసీ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం (డంపింగ్ యార్డ్) కోసం బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం. 641ను వెంటనే రద్దు చేయాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కొత్తూరు మండల కోఆర్డినేటర్ షైక్ హనీఫ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పేరుతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం,పర్యావరణం,భూగర్భ జలాలు తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు హామీలతో మభ్యపెట్టకుండా ప్రభుత్వం జీవో 641ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజలు, డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చేపడుతున్న ఉద్యమానికి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పూర్తి మద్దతు ఉంటుందని షైక్ హనీఫ్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజకీయాలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేద్దాం

తాండూరు మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 3 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేద్దామని తాండూర్ ఎమ్మెల్యే భూయన్ మనోహర్ రెడ్డి కౌన్సిలర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సభ్యులందరు కూడ రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా తాండూర్ పట్టణాన్ని అభివృద్ధి చేద్దామన్నారు. ప్రజలకు మంచి చేయడమే మన ఏజెండాగా పెట్టుకొని పని చేయాలన్నారు. కౌన్సిల్ లో ప్రతిపక్షం, స్వపక్షం రెండు ఉండాలి కానీ ప్రజల పక్షంగా పని చేయాలన్నారు. ఎన్నికల వరకే పార్టీ పరమైన పట్టింపులు ఉంటాయని తదుపరి ప్రజలు మనకు అభివృద్ధి చేయడానికి అవకాశం ఇచ్చారు అందుకే అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. వ్యక్తిగత కక్షసాధింపు రాజకీయాలతో ప్రజలకు సంతృప్తి కలగదన్నారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ రాకేశ్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

# పూర్వవైభవం దిశగా సీతారామాలయం

- రూ.3 కోట్లతో జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం
- ప్రభుత్వ సహకారంతో ఆలయ అభివృద్ధి
- పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల జూలై 03 (ప్రజా జ్యోతి):**నాలుగు శతాబ్దాల చరిత్ర కలిగిన షాబాద్ మండలం సీతారామపురం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం పూర్వవైభవాన్ని సంతరించుకోనుంది. రూ.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న జీర్ణోద్ధరణ పనులకు శుక్రవారం శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 400 ఏళ్ల చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. దేవాలయానికి సుమారు రూ.100 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని, తొలి దశలో రూ.3 కోట్లతో గర్భగుడి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జీర్ణోద్ధరణ పనులు నాణ్యతతో పూర్తై భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ పావని చెన్నయ్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పాండు రంగారెడ్డి, సురేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సందీప్, గ్రామ పెద్దలు డాక్టర్ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింలు, మంగలి రాజు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఆర్9 కన్వెన్షన్ ను ప్రారంభించిన మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 03 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కిషన్ గూడా టోల్ ప్లాజా వద్ద నూతనంగా నిర్మించిన ఆర్ 9 కన్వెన్షన్ ను ఫస్ట్ ద్యూయల్ సిటిజన్ ఆఫ్ ఇండియా ఇఫ్తా కర్ షరీఫ్ తో కలిసి రాష్ట్ర మంత్రి అజారుద్దీన్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శంషాబాద్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పట్టణంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు ఇలాంటి ప్రాంతాలలో కన్వెన్షన్ ప్రారంభించడం రాజకీయ నాయకులకు సమావేశాలకు, వివాహది శుభకార్యాలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి, ఆర్9 కన్వెన్షన్ ఫౌండర్ అబ్దుల్ రఫిక్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్తా, గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, అబ్దుల్ సోహెల్, అబ్దుల్ సాహెబ్, అబ్దుల్ ముజీబ్, అబ్దుల్ ఓవైసీ, ఉస్మాన్ సాది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోను కలిసిన బేగారి రాజు

భారత రాజ్యాంగ పీఠిక అందజేత



**చేవెళ్ల జూలై 03 (ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా సభ్యుడిగా ఇటీవల నియమితులైన బేగరి రాజు శుక్రవారం చేవెళ్ల ఆర్డీవో కె. పార్థసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పీఠికను ఆర్డీవోకు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, భూముల సమస్యలు తమ దృష్టికి వస్తే చట్టప్రకారం తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం బేగరి రాజును ఆర్డీవో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం బేగరి రాజు చేవెళ్ల డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ బేగరి రాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజానికి అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూముల సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పర శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తాండూరు జులై 3 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,ఎంఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జిన్ గుర్తి నర్సింలు మాదిగ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగల జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ,యాలాల్ మండలం అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అనిల్ మాదిగ, సురేష్ మాదిగ మహేందర్ మాదిగ,ఆనంద్ మాదిగ, తదితరులు ఉన్నారు.

# పరిగి పీఏసీఎస్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం

రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలి -- నూతన కమిటీకి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు




**పరిగి, జూలై 03 (ప్రజా జ్యోతి):** పరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గం శుక్రవారం బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్‌గా సిద్ధాంతి పార్థసారథి పంతులు ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్మన్‌గా బి. రాజపుల రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గం రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ, సహకార సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ బలోపేతం అలాగే సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. పరిగి పీఏసీఎస్ నాన్-అఫీషియల్ పర్సన్-ఇన్-చార్జ్ (పీఐసీ) కమిటీలో డైరెక్టర్లుగా చిన్న నర్సింలు, నాగవర్ధన్, జనార్ధన్, రమేష్ రెడ్డి, రహీం పటేల్, డి. దివ్య, సత్యనారాయణ రెడ్డి, మల్లేష్, హరిశ్చంద్ర నాయక్, కవలి జలమ్మ, వెంకటయ్యలను ప్రతిపాదించారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులకు ప్రాధాన్యం కల్పిస్తూ కమిటీని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి, రైతులకు నాణ్యమైన సేవలందించడం, పారదర్శక పాలనను అమలు చేయడం లక్ష్యంగా నూతన కమిటీ పనిచేస్తుందని అన్నారు.

# కాంగ్రెస్‌లో కోల్డ్‌వార్

-మొదటిపేజీ తరువాయి

నియో జకవర్గమైన పరిగికి మకాం మారుస్తారనే ప్రచారం తాండూరు సెగ్మెంట్‌లో జోరందుకున్నది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పరిగి టికెట్ ఆశించినా...సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మహేశ్‌రెడ్డికి కాదని మనోహర్‌రెడ్డికి ఇచ్చే పరిస్థితి లేకపోవడంతోపాటు పట్నం మహేందర్‌రెడ్డి కూడా బీఆర్ ఎస్‌లోనే ఉండడంతో అనుకోకుండా కాంగ్రెస్ నుంచి తాండూరు ఎమ్మెల్యే టికెట్ మనోహర్ రెడ్డిని వరించింది. మనోహర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన ఓ ఆరేడు నెలలకు మహేందర్‌రెడ్డి వర్గం నాయకులంతా ఎమ్మెల్యేకు దగ్గరైనా వారంతా ప్లాన్‌లో భాగంగానే దగ్గరయ్యారనే ప్రచారమూ ఉన్నది. ఎన్నికల సమయానికి టికెట్ విషయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకుల అభిప్రాయం తీసుకుంటే వారంతా పట్నంవైపే అనుకూలంగా అభిప్రాయం వెల్లడిస్తారనే చర్చకూడానడుస్తున్నది. మనోహర్‌రెడ్డికి టికెట్ రాదని తెలిస్తే ఆయన వెనుక ఉన్న నాయకుల్లో ఒక్కరు కూడా ఉండరని, అంతేకాకుండా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సోదరుడే అన్ని విషయా ల్లోనూ తలదూరుస్తూ షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తుండడం నచ్చని తాండూరు సెగ్మెంట్ కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా మహేందర్‌రెడ్డి లేదా మహేందర్‌రెడ్డి కుటుంబ సభ్యుల్లో ఎవరికి టికెట్ వచ్చినా పూర్తి మద్దతిచ్చి పనిచేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. అంతేకాకుండా మనోహర్‌రెడ్డి ఇక పరిగి నియోజకవర్గవైపు చేస్తున్నారనే ప్రచారాన్ని కూడా మహేందర్‌రెడ్డి వర్గం కావాలనే చేస్తున్నట్టు చర్చ జరుగుతున్నది. మనోహర్‌రెడ్డి వర్గం మాత్రం రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పరిగికి మకాం మారుస్తారనే ప్రచారాన్ని తిప్పికొడుతున్నది.ఎట్టిపరిస్థితుల్లోనూ తాం డూరు నుంచే మనోహర్‌రెడ్డి పోటీ చేస్తారని స్పష్టం చేస్తున్నది. ఒకవేళ తాండూరు నుంచి మనోహర్‌రెడ్డికి పోటీ చేసే ఆలోచన లేకుంటే ఆయన సోదరుడు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సన్నిహితులతో చెప్తున్నట్టు సమాచారం. రెండున్నరేండ్లు ఉండగానే తాండూరు కాంగ్రెస్‌లో వేడెక్కిన రాజకీయాన్ని ఆపార్టీ హైకమాండ్ చల్లారుస్తుందా ..? చూస్తూ ఉండిపోతుందా?.. తెలియాలంటే మరి కొన్ని రోజులు నిరీక్షించాల్సిందే.

**తాండూరు నుంచే పోటీ చేస్తా: మనోహర్‌రెడ్డి ఎమ్మెల్యే**

వచ్చే ఎన్నికల్లోనూ తాండూరు నియోజకవర్గం నుంచే పోటీ చేస్తా.వేరే నియోజ కవ ర్గంలో పోటీ చేసే ఆలోచనే లేదు. మరో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం పూర్తిగా అవాస్తవం. తాండూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా.

# 'బయో ఇన్ఫ్యూజన్స్'ను ప్రారంభించిన వాటిక




**హైదరాబాద్, జూలై 03 (ప్రజా జ్యోతి) :** డాబర్ ఇండియా హెయిర్ కేర్ బ్రాండ్ వాటికా, భారతదేశపు తొలి 'ఉప్పు కలపని' షాంపూ శ్రేణి 'బయో ఇన్ఫ్యూజన్స్'ను ప్రారంభించిందని డాబర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ ప్రొడక్ట్ మేనేజర్ గుర్దాతర్ సింగ్ రియాత్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాబర్ ఇండియా లిమిటెడ్ కేటగరీ హెడ్-షాంపూస్, పోస్ట్ వాష్ అవతేజ్ సాహ్నితో కలసి ఆయన మాట్లాడుతూ ఈ శ్రేణిలో టస్కన్ రోజ్ మేరీ, జిన్సెంగ్, స్పానిష్ ఆలివ్స్, మొరాకన్ ఆర్గాన్ వంటి సహజ పదార్థాలతో పాటు ప్లాంట్ బయోటిన్ కాంప్లెక్స్, కొల్లాజెన్, హైలురోనిక్ యాసిడ్ వంటి ఆధునిక క్రియాశీల పదార్థాలను ఉపయోగించారని తెలిపారు. ప్రకృతి, విజ్ఞానం, పారదర్శకతను సమన్వయం చేసిన ఈ ప్రారంభం వాటికా వృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రచారంలో నటి అయేషా ఖాన్, పరుల్ గులాటి, ఇషా మాల్వియాతో పాటు 300 మందికిపైగా ఇన్ఫ్లుయెన్సర్లు పాల్గొన్నట్లు చెప్పారు.

# ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమం చేస్తాం

ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి
బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మండే కృష్ణయ్య యాదవ్ హెచ్చరిక



**కొత్తూర్ జులై 03 (ప్రజా జ్యోతి)** సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ప్రభుత్వం విడుదల చేసిన 641జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని.. లేదంటే ఉద్యమాలు ఉద్రుతం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మండే కృష్ణయ్య యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజల ఆరోగ్యం,పర్యావరణం, భవిష్యత్తుపై ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించి ,సిద్దాపూర్‌లో ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల అభ్యంతరాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ముందుకు వెళితే,గ్రామ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మండే కృష్ణయ్య యాదవ్ హెచ్చరించారు.

# జాహిద్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం,

మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్,జులై 3,(ప్రజా జ్యోతి)** బీరప్ప గడ్డ డివిజన్లోని జాహిద్ నగర్ లో పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు సుమారు 27 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జాహిద్ నగర్ లో సీసీ రోడ్డుకు నిధులు శాంక్షన్ కావడం ఆ పనులను ఈరోజు కాలనీ సభ్యులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టామని అన్నారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారి చొరవతో డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయని, ఎం ఎం సి మున్సిపల్ ఉన్నతాధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షించాలని కాంట్రాక్టర్ కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ రోడ్డు నిర్మాణం వల్ల కాలనీ ప్రజలకే కాదు పిస్తా హౌస్ నుండి బ్యాంక్ కాలనీ, మీదుగా బోడుప్పల్ చనగచెర్ల మేడిపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ఆల్టర్నేట్ రోడ్డు గా బాగా ఉపయోగపడుతుందని, రోడ్డు నిర్మాణ సమయంలో ప్రజలకు కొంత అసౌకర్యం కలుగుతుందని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఫరూక్, ఒబేద్, రవి వర్మ, ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్ ,శ్యామ్ బంటి గౌడ్, జహీర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సాయి టవర్స్ మాక్ టవర్స్ అసోసియేషన్ సభ్యులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ముడిమ్యాలలో అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచనలు



**చేవెళ్ల జూలై 03(ప్రజా జ్యోతి):** ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ నెలలో చేపట్టనున్న పర్యటన ఏర్పాట్లపై రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామపంచాయతీలో మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యటనకు సంబంధించి శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, అధికారుల సమన్వయం, పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పన, ఇతర ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ముడిమ్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీలత, డీఎల్‌పీఓ సతీష్‌రెడ్డి, ఎంపీడీఓ ఎం. బన్సిలాల్, ఎంపీఓ పి. విట్టలేశ్వర్ జీ, మండల అధికారులు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జంగారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు దర్పణం...ఎమ్మెల్యే సంక్షేమం, కృషియే ప్రతిబింబం...

**కత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ ఎల్పి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన దాదాపు 7.50 లక్షల రూపాయల విలువ గల ఎల్వోసీ పత్రాలను పంపిణీ చేసిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు దర్పణంగా పేద ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ నిబద్ధత వారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయిస్తున్న ఎల్ఓసి నిధులు ప్రతిబింబిస్తున్నాయి. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు డివిజన్లకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు ఐదుగురు లబ్దిదారులకు అందజేశారు.

**ఎల్వోసీ మంజూరు లబ్దిదారుల వివరాలు :-**

125 – గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఎన్. వెంకట్ రెడ్డి తండ్రి ఎన్. చంద్రారెడ్డి (రూ. 2,00,000/- లక్షలు)...

126– జగద్గిరిగుట్ట డివిజన్ మగదుమ్ నగర్ కు చెందిన ఎం. అనురాధ భర్త లక్ష్మణ్ (రూ. 2,00,000/- లక్షలు), కూరాల లిఖితాదేవి తండ్రి కె. రాంపండు (రూ. 50,000/-)....

130 – సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ కి చెందిన టీ. రామచంద్ర రావు తండ్రి టీ.సత్యనారాయణ (రూ. 2,00,000/- లక్షలు), సుభాష్ నగర్ కు చెందిన రఘునాథ్ సూర్య వంశీ తండ్రి రామారావు సూర్య వంశీ (రూ. 2,15,000/- లక్షలు) మంజూరు కాగా....

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగన్, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, విజయ్ రామ్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, అడప శేషు, ఎండి. ఆజమ్, ఇస్మాయిల్, మెట్ల శ్రీను, చంద్రశేఖర్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, గౌస్, బాలస్వామి, ఖయూమ్ , విగ్నేశ్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ నియోజకవర్గంలో పర్యటించిన కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ శాసనసభ్యు కూన శ్రీశైలం గౌడ్ ..

**కత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజాజ్యోతి)** కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలోని మేడిపల్లి, భీమారం మండలాల ముఖ్య నాయకుల సమావేశంతో పాటు సర్ కార్యక్రమంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని వల్లంపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజల్లో విస్తృత ప్రచారం, కార్యకర్తల సమన్వయం, రానున్న కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణపై నాయకులకు దిశానిర్దేశం చేస్తూ అవగాహన కల్పించారు. పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో మరింత చురుకుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం కార్యకర్తలకు అందుబాటులో ఉండే వేదికగా,



ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్రబిందువుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందన్న గారు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి**

**చౌదరి గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం**

**రాజేంద్రనగర్, జూలై 03 (ప్రజా జ్యోతి)** రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని చౌదరి గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం అన్నారు. చౌదరి కూడా గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం పై వస్తున్న తప్పుడు ఆరోపణలు ఖండిస్తూ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ లక్ష్మి లింగం తీవ్రంగా ఖండించారు. తాను రాజకీయంగా ఎదుగుతున్న తరుణంలో కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తాము సర్పంచ్ గా గెలవడం కొందరు ఓర్వలేని తనంతో మానసికంగా ఇబ్బంది పెట్టేందుకే నిరాదరణ ఆరోపణలు చేస్తున్నారన్నారు తాము గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఉద్దేశంతోనే సర్పంచ్ గా గెలవడం జరిగిందన్నారు. సర్పంచ్ గా గెలిచి ఆరు నెలలు గడిచిన లోపే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో 32 లక్షల నిధులు తీసుకువచ్చి సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా మూడు లక్షల రూపాయలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామానికి ఎన్ని రోజులుగా సర్పంచులుగా చేశారని కానీ గ్రామంలో ఇప్పటివరకు మూడు ఫేసుల కరెంటు లేదని, దానిని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల కొరకు 24 గంటలపాటు త్రీఫేస్ ఉండేలా మూడుపేసుల కరెంటును కూడా తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయాన్ని కూడా దాతల సహకారంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క అర్హులకు అందించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గ్రామంలో 11 మందికి ఇల్లు మంజూరయ్యాయి అని అవి పూర్తి కావడం జరిగిందన్నారు. త్వరలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లతో పాటు గృహప్రవేశాలు కూడా చేస్తామన్నారు. గ్రామంలో ఇదంతా అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు నాయకులు కావాలని తప్పులు



ఆరోపణలు చేస్తున్నారన్నారు ఇలాంటి ఆరోపణలకు భయపడే ప్రసక్తి లేదని తాము చేసిన అభివృద్ధిని ప్రజలందరూ ఆదరిస్తున్నారు. ప్రజలంతా ఎవరు ఏం చేస్తున్నారు అనే విషయాలను కూడా ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని తెలిపారు. ఎవరెన్ని తప్పుడు ఆరోపణ చేసిన తాము గ్రామ అభివృద్ధి కొరకే పాటు పడతామన్నారు.

# 22 విద్యార్థులకు గ్రేస్ మార్కులు మంజూరు

**విద్యార్థుల విజయంగా అభివర్ణించిన స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం హర్షం**

**కూకట్ పల్లి, జూలై 03 (ప్రజా జ్యోతి** ఆర్-22 నిబంధనల కింద చదువుతున్న ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు గ్రేస్ మార్కులను మంజూరు చేస్తూ విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయాన్ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎస్పీఎఫ్) హర్షం వ్యక్తం చేసింది. వేలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారికి ఎంతో ఊరటనిచ్చేదిగా ఉంటుందని ఫోరం పేర్కొంది. అలాగే గ్రేస్ మార్కులను మంజూరు చేసిన పరీక్షల విభాగం అధికారులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఆర్-22 విద్యార్థులకు గ్రేస్ మార్కులు అమలు చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం గత కొంతకాలంగా నిరంతరం కృషి చేస్తూ వచ్చింది. ఈ అంశంపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చే దిశగా ఎప్పటికప్పుడు అధికారులతో చర్చలు జరిపి, సమస్య పరిష్కారానికి కృషి చేసింది. గ్రేస్ మార్కుల మంజూరుతో ఇప్పటి వరకు కొన్ని సబ్జెక్టుల్లో స్వల్ప మార్కుల తేడాతో డిగ్రీ పూర్తి చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేలాది మంది విద్యార్థులకు ఉపశమనం లభించనుంది. అంతేకాకుండా ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందడం, ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవడం, పోటీ పరీక్షలకు అర్హత సాధించడం వంటి అంశాల్లో ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా మారనుందని ఎస్పీఎఫ్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ అధ్యక్షుడు రాహుల్ నాయక్ మాట్లాడుతూ, ఆర్-22 గ్రేస్ మార్కుల అంశంపై మొదటి నుంచి చివరి వరకు తమ సంస్థ విద్యార్థుల తరఫున నిరంతరం పోరాటం చేసిందన్నారు. విద్యార్థుల సమస్యలను విశ్వవిద్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎప్పటికప్పుడు ఫాలోఅప్ నిర్వహించడం వల్లే సానుకూల నిర్ణయం సాధ్యమైందని చెప్పారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి గ్రేస్ మార్కులను ఆమోదించిన పరీక్షల విభాగం డైరెక్టర్, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం ఎస్పీఎఫ్ ఇదే నిబద్ధతతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎస్పీఎఫ్ నాయకుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం తీసుకున్న ఈ నిర్ణయం వేలాది మంది ఆర్-22 విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యను సానుకూలంగా పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం తమ సంస్థ భవిష్యత్తులో కూడా నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రీను, సాగర్, జయరాం, ఆనంద్, వసంత్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆర్-22 నిబంధనల కింద చదువుతున్న వేలాది మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేయడంతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునే అవకాశం లభించనుందని ఎస్పీఎఫ్ అభిప్రాయపడింది.

# బాచుపల్లి లోని పూజిత ఎంక్లేవ్ లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ -- ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజాజ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి లోని పూజిత ఎంక్లేవ్ ప్రాంగణంలో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న, మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరే విధంగా కృషి కొనసాగుతోందని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి మూలమని, ఇలాంటి కార్యక్రమాలు మహిళల పాత్రను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రామ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, యశోద, శ్రీవాణి, జ్యోతి మరియు కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హత కలిగిన ఓటర్లను గుర్తించి ఓటరు జాబితాలో చేర్చాలి

**బిఎల్ఓ లకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి దిశా నిర్దేశం**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 03(ప్రజాజ్యోతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ( ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శుక్రవారం ఎల్బీనగర్ జోన్ లో ఆయన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో కలిసి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేయడం జరిగింది. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్నిమరేషన్ ఫారాలను అందజేస్తూ వివరాలను నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్వయంగా పరిశీలించారు. ఫారాల పంపిణీ నమోదు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి అర్హత కలిగిన ఓటర్లను గుర్తించి జాబితాలో చేర్చాలని సూచించారు. ఓటర్ల వివరాల సేకరణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఇంట్లో లేని వారి వివరాలను స్థానికుల సహకారంతో నమోదు చేసి మరోసారి మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలనే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎన్నికల ప్రక్రియ పై ప్రజల్లో విశ్వాసం పెంపొందేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓ ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# సూరారం డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ వెరిఫికేషన్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**కత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజాజ్యోతి)** కత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 129 సూరారం డివిజన్ పలు బస్తీలలో ఈరోజు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఏస్ ఐ ఆర్) వెరిఫికేషన్ ప్రక్రియ లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఏల్ ఓ లు), బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఏల్ ఏ లు)తో పర్యటించారు. ఈ సందర్భంగా ఓటరు మహాశయులకు ఓటరు జాబితాలో పేర్ల నమోదు, చిరునామా మార్పు, పేరు, వయస్సు, ఇతర వివరాల సవరణ, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే విధానం, అవసరమైన పత్రాలు, వెరిఫికేషన్ ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక అన్ని పార్టీల నాయకులు వెల్ఫేర్ కమిటీ సభ్యులు బిఎల్ఓ లకు సహకరించి ఎండిమేరేషన్ ఫామ్ లు గడపగడపకు చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి బూతులు చాలా ఓట్లు వేరే బస్తీలలో ఉండడం వలన బిఎల్వోలు ఇబ్బంది పడకుండా వారికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి లావణ్య భద్రప్ప ప్రశాంత్ శివకుమార్ సుభద్ర ధనలక్ష్మి భాగ్య విద్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాల పంపిణీ....

**కత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజాజ్యోతి)** నిరుపేద ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్య రక్షణకై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కొంపల్లి నివాసి ముద్దం విష్ణువర్ధన్ యాదవ్ తండ్రి ఆంజనేయులు కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.75,000/- వేల రూపాయలను మంజూరు చేయించగా ఇందుకు సంబంధించిన ఎల్ఓసి పత్రాలను చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.



# కన్నుల పండుగగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**మేడ్చల్, జులై 3 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కిష్టాపూర్ – పూడూర్ డివిజన్ కిష్టాపూర్ అర్చన కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగగా జరుగుతుంది. శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ సంజయ శర్మ వైదిక బృందంతో శుక్రవారం ఉదయం మహాగణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య సంస్కారం, రక్షాబంధనం ఆచార్యాది రుత్విక్ వరణం, అంకురార్పణ యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, చతుషష్ఠి యోగిని సహిత వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ సర్వతోభద్ర మండప దేవత కలశస్థాపన పూజ యంత్రాభిషేకం మహిళచే కుంకుమార్చన, అగ్నిప్రతిష్ఠ గణపతిహోమం మూలమంత్రహోమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కుంకుమార్చనలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.సాయంత్రం 4 నుండి స్థాపిత దేవత హవనం సూక్త, ప్రతిష్టాంగా హోమాలు రుద్రహోమము భక్తులచే ప్రతిష్ఠ విగ్రహాలకు జలాదివాసం హారతి మంత్రపుష్పం, తీర్థ, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా డి.రఘురాములు నియామకం



**తలకొండపల్లి,జులై03 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తలకొండపల్లి మాజీ ఎంపీపీ డి.రఘురాములు ఎన్నికైనట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.తలకొండపల్లి మండల పరిధిలోని మారుమూల గ్రామమైన వెంకట్రావు పేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ డి.రఘురాములు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ,కార్యకర్త స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి తలకొండపల్లి ఎంపీపీగా మండలానికి సేవలు అందించారు.తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా 2006లో పోటీలో నిలిచి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు.ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తున్న నాయకుడిని గుర్తించి గౌరవించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డి.రఘురాములు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ డాక్టర్ మల్లు రవిలకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలందరినీ కలుపుకొని పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తానని,పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.ఆయన ఎన్నిక పట్ల మండల వ్యాప్తంగా పలువురు నాయకులు శుభాకాంక్షలతో ప్రశంసలు వెలువత్తాయి.వెంకట్రావుపేట గ్రామానికి కాంగ్రెస్ నాయకులు చేరుకొని శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో హై బీమ్ లైట్లపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉంది

ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానయ్య




**కూకట్ పల్లి, జూలై 03 (ప్రజా జ్యోతి) :**కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, సురక్షితమైన డ్రైవింగ్‌కు ప్రాధాన్యత కల్పించే లక్ష్యంతో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు హై బీమ్ లైట్ల వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు, కానిస్టేబుళ్లు, ఎస్‌సీఎస్‌సీ వాలంటీర్లు శ్రీనివాస్ బెల్లం, బ్రహ్మయ్య, శ్రీనివాస రెడ్డి, కృష్ణారావు, వెంకటరెడ్డి, అలాగే హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్‌కు చెందిన వాలంటీర్లు కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులతో నేరుగా మాట్లాడిన అధికారులు, రాత్రి వేళల్లో అనవసరంగా హై బీమ్ లైట్లను ఉపయోగించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాల డ్రైవర్లకు చూపు మందగించి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. అవసరం ఉన్న సందర్భాల్లో మాత్రమే హై బీమ్‌ను ఉపయోగించాలని, సాధారణంగా లో బీమ్‌తోనే ప్రయాణించడం రోడ్డు భద్రతకు ఎంతో మేలు చేస్తుందని సూచించారు. అదేవిధంగా నగర ప్రాంతాల్లో, ముఖ్యంగా రద్దీగా ఉండే రహదారులపై హై బీమ్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, సురక్షితమైన డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు వాహనదారులకు హై బీమ్ వల్ల కలిగే ప్రమాదాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహ రించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ, "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉంది. కాబట్టి అవసరం లేనప్పుడు హై బీమ్ లైట్లను ఉపయోగించకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితమైన ప్రయాణాన్ని అందరూ అలవాటు చేసుకోవాలి" అని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

# పారిశ్రామికవాడలో గుర్తుతెలియని మృతదేహం



**మేడ్చల్, జూలై 3 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పారిశ్రామికవాడలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. సబ్ ఇన్స్పెక్టర్ యతీష్ చంద్ర వివరాల ప్రకారం.. మేడ్చల్ పారిశ్రామిక వాడలోని రోడ్డు పక్కన సుమారు 40 నుండి 45 సంవత్సరాల గల వ్యక్తి మృతి దేహన్నీ స్థానికులు గమనించి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొని మృతి చెంది రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తి శరీరంపై స్కై బ్లూ చొక్కా, నేవీ బ్లూ ప్యాంటు ఉన్నట్టు గుర్తించాము. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మృతుడి వివరాలు తెలిసిన వారు మేడ్చల్ పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ యతిష్ చంద్ర తెలిపారు.

# ఎన్ఎస్‌యూఐ "ఛత్రోంకీ గూంజ్" కార్యక్రమం.. విద్యార్థుల సమస్యలపై ముఖాముఖి చర్చ

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్



**కూకట్ పల్లి, జూలై 03 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్ఎస్‌యూఐ తెలంగాణ ఆధ్వర్యంలో "ఛత్రోంకీ గూంజ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యక్రమ సమన్వయకర్త, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వెంకట్ బాల్మూరి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని పలు కళాశాలలను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, తరచూ చోటుచేసుకుంటున్న ప్రశ్నపత్రాల లీకేజీలు, ఉన్నత విద్యలో నాణ్యత, నిరుద్యోగ సమస్య, విద్య పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాల కొరత, యువత భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి వంటి అంశాలను విద్యార్థులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యా వ్యవస్థ మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో, విద్యార్థి కేంద్రంగా ఉండేలా సంస్కరణలు చేపట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ, "ఛత్రోంకీ గూంజ్" కేవలం ఒక అవగాహన కార్యక్రమం కాదని, దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే జాతీయ స్థాయి విద్యార్థి ఉద్యమమని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య, పారదర్శక పరీక్షా విధానం, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు, విద్యా వ్యవస్థలో బాధ్యతాయుతమైన పాలన కోసం విద్యార్థులను ఒక వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు, విద్యా రంగంలో సమగ్ర సంస్కరణలు అమలయ్యే వరకు రాష్ట్రంలోని ప్రతి కళాశాల, ప్రతి క్యాంపస్‌లో విద్యార్థుల అభిప్రాయాలను సేకరిస్తూ, వారి గొంతుకను ప్రభుత్వానికి వినిపించేలా ఎన్ఎస్‌యూఐ తన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యా రంగానికి సంబంధించిన పలు సమస్యలు, సూచనలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# భారత్‌లో హై-కెపాసిటీ క్రేన్ల తయారీకి ఏస్-కాటో జాయింట్ వెంచర్




**హైదరాబాద్, జులై 03 (ప్రజా జ్యోతి) :** భారత నిర్మాణ పరికరాల తయారీ సంస్థ యాక్షన్ కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ లిమిటెడ్(ఏస్), జపాన్‌కు చెందిన కాటో వర్క్స్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా 50:50 భాగస్వామ్యంతో ఏస్ కాటో ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కొత్త జాయింట్ వెంచర్‌ను ప్రకటించినట్లు ఏస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోరబ్ అగర్వాల్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హర్యానాలో 11 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.200 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్‌లో ట్రక్ క్రేన్లు, క్రాలర్ క్రేన్లు, రఫ్ టెరైన్ క్రేన్లను తయారు చేయనుండగా, భవిష్యత్‌లో మరిన్ని క్రేన్ మోడళ్లను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. దేశీయ మార్కెట్‌తో పాటు ప్రపంచ మార్కెట్లకు కూడా ఉత్పత్తులను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని తెలిపారు. జపనీస్ సాంకేతికతను భారత తయారీ సామర్థ్యాలతో మేళవించి అధిక సామర్థ్యం గల క్రేన్ తయారీకి ప్రపంచ స్థాయి వేదికను రూపొందిస్తున్నామని తెలిపారు. కాటో వర్క్స్ డైరెక్టర్ టోమోయసు కాటో మాట్లాడుతూ ఏస్ యొక్క తయారీ సామర్థ్యాలు, సరఫరాదారుల వ్యవస్థ, మార్కెట్ నెట్‌వర్క్‌తో కలిసి భారతదేశాన్ని కీలక క్రేన్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

# వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శ్రీనివాస్ బాబు



**కూకట్ పల్లి, జూలై 03 (ప్రజా జ్యోతి) :** నూతనంగా ఏర్పడిన వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కిలారు శ్రీనివాస బాబు శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అధికారిక పూర్వకంగా ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన కిలారు శ్రీనివాస బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని మరోసారి రుజువైందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో నూతనంగా ఏర్పడిన వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కు, డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు, పిసిసి ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ లతో పాటు తనకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చెయకుండా డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ పటిష్టకు కృషి చెస్తానన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కాసు శ్రీనివాస్ రెడ్డి నియామకం



**తలకొండపల్లి, జూలై03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవికి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ,మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటానని అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానని అన్నారు.

# రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువుల అభివృద్ధి పనులకు నిధులు పెంచండి

వేం నరేందర్ రెడ్డి ని కోరిన వజ్రేష్ యాదవ్, మైనంపల్లి, పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జులై 3,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువుల అభివృద్ధి పనులకు నిధులు పెంచాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మల్కాజిగిరి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మైనంపల్లి హనుమంతరావు, మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. ఇప్పటికే కేటాయించిన అరకొర నిధులతో ఈ రెండు చెరువులలో అభివృద్ధి, సుందరీకరణ పనులకు సరిపోవన్నారు. రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని శుక్రవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మల్కాజిగిరి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మైనంపల్లి హనుమంతరావు, మందుముల పరమేశ్వర్ రెడ్డి కలిశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి, సుందరీకరణ పనులకు సుమారు రూ.100 కోట్లకు పైగా నిధులను కేటాయించడంతో పనులు ప్రారంభం అయినట్టుగా చెప్పారు. రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువులకు అన్ని రకాల సౌకర్యాలు చేపట్టేలా సరిపడా నిధుల కేటాయింపు జరుగలేదన్నారు. వెంటనే సరిపడా నిధుల కేటాయింపుతో పాటు సకాలంలో పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వేం నరేందర్ రెడ్డి ని కోరారు.దీనిపై వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు సంబంధిత అధికారులతో నూ అప్పటికప్పుడే మాట్లాడటం జరిగింది.

# ఇష్టానుసారంగా చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

మున్సిపల్ కమీషనర్ సాహితి రెడ్డి




**కొత్తూర్ జులై 03 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ సంఘం పరిధిలోని వార్డులలో కొత్తూరు మున్సిపల్ కమీషనర్ సాహితి రెడ్డి శుక్రవారం వార్డులలోని శానిటేషన్ పనులను పరిశీలించారు.ప్రజలు ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.అదేవిధంగా శానిటేషన్ సమస్యలు రాకుండా చూసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు.ఆమె వెంట మునిసిపల్ శానిటేషన్ ఇంచార్జ్ మహేష్, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్‌బో స్కూల్‌లో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం ఘనంగా నిర్వహణ

## దోమల నివారణపై అవగాహన కల్పించిన అధికారులు

**కూకట్ పల్లి, జూలై 03 (ప్రజా జ్యోతి)** : దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో పాపిరెడ్డి నగర్‌లోని రెయిన్‌బో స్కూల్ ఆధ్వర్యంలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి, రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సునీత, లక్ష్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మి, ఎంటమాలజీ విభాగానికి చెందిన నరేష్, వైద్యాధికారి నాగేష్, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత్రలు, కుండీలు, కూలర్లు, టైర్లు వంటి వాటిని ఖాళీ చేసి శుభ్రపరిస్తే దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఆమె పేర్కొన్నారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం "ఫ్రైడే డ్రై డే"ను తప్పనిసరిగా పాటించి తమ ఇల్లు, కాలనీని దోమల రహితంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా నివారించగలమన్నారు. రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ద్వారా ప్రతి ఇంటికీ ఆరోగ్య సందేశాన్ని తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారి నాగేష్ మాట్లాడుతూ, వారానికి ఒక రోజు కేవలం పది నిమిషాలు కేటాయించి నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి శుభ్రం చేస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని వివరించారు. దోమల లార్వా పెరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంటమాలజీ విభాగానికి చెందిన నరేష్ దోమల ఉత్పత్తి ప్రాంతాలను గుర్తించడం, లార్వా నియంత్రణ




పద్ధతులు, ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు "ప్రతి శుక్రవారం -- ఫ్రైడే డ్రై డే"ను పాటిస్తూ దోమల నివారణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పాపిరెడ్డి నగర్ ప్రాంత ప్రజల్లో దోమల నివారణ, పరిశుభ్రత, ప్రజారోగ్యంపై విస్తృత అవగాహన ఏర్పడింది. కార్యక్రమంలో నేతలు పేర్ని ధర్మారావు, తాటి కిరణ్, ఏ ప్రభాకర్, సిహెచ్ సత్యనారాయణ, రెడ్డి, జి వసంత రెడ్డి, జాలశంకర్ రెడ్డి, పి. లక్ష్మణ్, గోపాల్, దాకూరి తిరుపతిరెడ్డి, బాల నరసింహ, పి లక్ష్మ, ఎస్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**కూకట్ పల్లి, జూలై 03, (ప్రజా జ్యోతి):** తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి క్యాంపస్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, తెలుగు సంస్కృతి పరిరక్షకులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. విద్యార్థులు క్యాంపస్‌లో శాంతియుతంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, దాదాపు 30 మందికి పైగా పోలీసులు లాఠీలతో క్యాంపస్‌లోకి ప్రవేశించి మోహరించారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. "మేము విద్యార్థులమా? లేక రౌడీలు, కబ్జాదారులు, సంఘవ్యతిరేక శక్తులమా?" అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ వ్యక్తికి మద్దతుగా వ్యవహరించడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.దాదాపు 2,500 మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెలుగు విశ్వవిద్యాలయాన్ని ప్రైవేట్ వ్యక్తుల ప్రభావం నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ తెలుగు, సంస్కృతిక ద్రోహి తిరుమల రావు వ్యక్తిగత సామగ్రిని వెంటనే క్యాంపస్ నుంచి తొలగించాలని, ఆద్యకళ ఆక్రమణలో ఉన్న గదులను తక్షణమే తెలుగు విశ్వవిద్యాలయానికి అప్పగించాలని కోరారు.తెలుగు భాష, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి క్యాంపస్‌లోనే కొనసాగాలని, దానిని పరిరక్షించి అభివృద్ధి చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిరక్షణ సమితి సభ్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, బాచుపల్లి మరియు వరంగల్ తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోని విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు కూడా ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. నాంపల్లి క్యాంపస్‌ను పరిరక్షించాలని, తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లిలోనే కొనసాగాలని వారు డిమాండ్



చేశారు. అలాగే తిరుమలరావు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విశ్వవిద్యాలయ పరిరక్షణ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు."తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడుకుందాం -- నాంపల్లిలోనే కొనసాగిద్దాం, పరిరక్షిద్దాం, అభివృద్ధి చేద్దాం" అనే నినాదాలతో మొదటి రోజు రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా కొనసాగాయి.

# మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నే క్రిశాంక్.

## కంటోన్మెంట్ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.



బోయిన్ పల్లి,జూలై 3 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ భూములపై ఆక్రమణలకు పాల్పడిన ఏ బోర్డు సభ్యుడైనా తన పదవికి అనర్హుడని, కంటోన్మెంట్ చట్టం--2006లోని సెక్షన్--34 ప్రకారం కంటోన్మెంట్ బోర్డు సీఈవో వెంటనే చర్యలు తీసుకుని బోర్డు నామినేటెడ్ సభ్యురాలిని పదవి నుంచి తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నే క్రిశాంక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, బోర్డు నామినేటెడ్ సభ్యురాలి భర్త కంటోన్మెంట్ భూమిని ఆక్రమించి గెస్ట్ హౌస్ నిర్మించారని, ఆ నిర్మాణాన్ని ఖాళీ చేయాలని సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఆమె బోర్డు సభ్యురాలిగా కొనసాగేందుకు ఎలాంటి నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించాలంటే నామినేటెడ్ సభ్యురాలు తన పదవికి రాజీనామా చేయాలని, అప్పుడే ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉంటుందని అన్నారు. కంటోన్మెంట్ భూముల విషయంలో పేదలకు ఒక న్యాయం, బీజేపీ నాయకులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు.బోర్డు నామినేటెడ్ సభ్యురాలిని పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని మన్నే క్రిశాంక్ స్పష్టం చేశారు.

# హస్మత్‌పేట్ బాధితులకు భరోసా..

## పేదల ఇళ్ల జోలికి వెళ్లొద్దు: బీజేపీ ఇంచార్జ్ కాంతారావు

.హస్మత్‌పేట్ సర్వే నెంబర్--1లో హైడ్రా కూల్చివేతల ప్రాంతాన్ని సందర్శించిన కాంతారావు, ఏనుగుల తిరుపతి

**బోయిన్‌పల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి):** హస్మత్‌పేట్ సర్వే నెంబర్--1లో పురావస్తు శాఖకు చెందిన ప్రభుత్వ భూమిపై ఇటీవల హైడ్రా చేపట్టిన కూల్చివేతలు, భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంపై బీజేపీ నాయకులు స్పందించారు. కూల్చివేతలు జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన కూకట్‌పల్లి బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు, స్థానిక బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి తదితరులు బాధిత కుటుంబాలను కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేసి



అన్యాక్రాంతం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అనుచరులు ప్రభుత్వ భూములను ఆక్రమించి పేద ప్రజలకు విక్రయించారని ఆరోపించారు.పేదలను మోసం చేసి వారి నుంచి డబ్బులు వసూలు చేసిన దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ క్రయవిక్రయాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేద ప్రజల ఇళ్ల జోలికి వెళ్లకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఖాళీ స్థలాలు కొనుగోలు చేసి



మోసపోయిన వారిని కూడా ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.హైడ్రా చర్యలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, పేదల పేరుతో దళారులు చేసిన అక్రమాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.బాధిత ప్రజల పక్షాన బీజేపీ అండగా ఉంటుందని, ఇప్పటికే మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని తెలిపారు.

# మొయినాబాద్ నూతన ఎంఈఓకు ఘన సన్మానం

శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష



**మొయినాబాద్ :జూలై 03 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్: మండల నూతన మండల విద్యాధికారి (ఎంఈఓ)ని మున్సిపల్ వైస్ చైర్మన్ గురుగు రాజు, 19వ వార్డు కౌన్సిలర్ కల్లెంల జగపతి కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదువు రామ్‌చందర్, గునుగుర్తి కిరణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని, మండలంలో విద్యా ప్రమాణాల అభివృద్ధికి కృషి చేసి విద్యార్థుల భవిష్యత్తు కోసం విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. మొయినాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. నూతన ఎంఈఓ సైతం అందరి సహకారంతో విద్యాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మండల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది.

# ఘనంగా శ్రీదేవి--భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారి మాస కళ్యాణం

. భక్తిశ్రద్ధలతో తిలకిస్తున్న భక్తులు

. శ్రవణ నక్షత్రం సందర్భంగా శాస్త్రోక్తంగా వేడుకలు



బోయినపల్లి, జులై 3 (ప్రజాజ్యోతి): ప్రతి నెలా శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే శ్రీదేవి--భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి మాస కళ్యాణ మహోత్సవం బోయినపల్లిలోని ప్రసిద్ధ న్యూ సిటీ కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా సుందరంగా అలంకరించారు. అనంతరం వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ ఘట్టాలను ఆగమ శాస్త్ర విధానంలో నిర్వహించారు. స్వామివారి దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విశేష భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దీపక్ స్వామి, శ్రీధర్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీజీ-20 లీగ్‌లో 'గేమ్ ఛేంజర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు అందజేస్తున్న బీబీజీ

**హైదరాబాద్, జూలై 03 (ప్రజా జ్యోతి) :** శ్రీనిధి యూనివర్సిటీ టీజీ-20 లీగ్-2026కు అసోసియేట్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న బీబీజీ, ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రభావం చూపిన ఆటగాడికి 'గేమ్ ఛేంజర్ ఆఫ్ ది మ్యాచ్' పురస్కారాన్ని అందజేస్తోందని బీబీజీ ఛైర్మన్, ఎండీ మల్లికార్జున రెడ్డి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మ్యాచ్ ఫలితాన్ని మలుపుతిప్పే ఇన్నింగ్స్, కీలక బౌలింగ్ లేదా సమగ్ర ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లను ఈ అవార్డుకు ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. యువ క్రికెటర్లను ప్రోత్సహించి, తెలంగాణ క్రికెట్‌లో ప్రతిభను వెలికితీయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. అత్యుత్తమ ప్రతిభను గుర్తించి గౌరవించడం సంస్థ లక్ష్యమని, టీజీ20 లీగ్‌తో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు.




# గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం

**హైదరాబాద్, జూలై 03 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గల్ఫ్ కార్మికుడు యెల్ల శ్రీనివాస్ గంగపుత్ర కుటుంబానికి గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం, సహాయనిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. దుబాయ్ నుంచి ఇటీవల సెలవులపై వచ్చిన శ్రీనివాస్ ప్రమాదంలో మరణించడంతో ఆయన భార్యకు సంఘం ప్రతినిధులు నగదు అందజేసి పరామర్శించారు. గల్ఫ్ దేశాల్లో, స్వదేశంలో ఉన్న కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా సంఘం అండగా ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షుడు తోకల శంకర్, మాజీ అధ్యక్షుడు సముద్రాల తిరుపతి, తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మూల పవన్, రాష్ట్ర కన్వీనర్ గుమ్ముల అంజయ్య, జగిత్యాల జిల్లా చైర్మన్ కల్లెడ నరసింహరాజు, తోకల పెద్ద నరసయ్య, తోకల లచ్చయ్య, దేశవేని మురళీధర్, పల్లికొండ శ్రీనివాస్, ఆర్మూరి గంగాధర్, కోరుట్ల చంద్రయ్య, ఎల్లా చిన్న నరసయ్య, ఎల్లా దశరథం, సంఘ ఉపాధ్యక్షుడు బింగి రాజు గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి పల్లికొండ గంగ నరసన్న గంగపుత్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల నరేష్, కార్యదర్శి బింగి నరసయ్య, సహాయ కార్యదర్శి కొండూరు శ్రీనివాస్, ఫైనాన్స్ కంట్రోలర్లు మేడి రమేష్, నెన్నల రాజేష్, కోశాధికారి బోరి కిషన్, బింగి పోచన్న, కొంద్ర నారాయణ, బోరే ఇందయ్య, గౌరవ సలహాదారులు పుట్టి రాజు గంగపుత్ర, ఉట్నూరి రాజనర్సయ్య, ఉట్నూరి కమలాకర్, పందిరి రాజన్న, మేడి మహేష్, గుమ్ముల శ్రీనివాస్ తదితరులు సహకరించారు.



# ఓటర్ల జాబితా సవరణలో అలసత్వం వద్దు

- బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు ఈఆర్‌వో ఆదేశాలు
- ఇంటింటి ధ్రువీకరణ, డిజిటలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి

**చేవెళ్ల, జూలై 3 (ప్రజా జ్యోతి):** 53–చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించాలని ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్‌వో), రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, సూపర్ వైజర్లను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం పలు కీలక సూచనలు జారీ చేశారు. సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించి, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలను క్షేత్రస్థాయిలోనే పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఓటరు ఆధార్ కార్డు, ఎపిక్ వివరాలను పరిశీలించి, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. క్లరికల్ పొరపాట్లు లేకుండా ఓటర్ల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, బీఎల్‌వోలు అందజేసే సమాచారాన్ని సూపర్‌వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి రోజు కనీసం 25 కుటుంబాలను సందర్శించి ధ్రువీకరణ చేపట్టాలని, రోజువారీ పురోగతిని ఉన్నతాధికారులకు నివేదించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈఆర్‌వో హెచ్చరించారు.

# జీవో అమలుకు డీసీని కోరిన నాయకులు



**అల్వాల్, జూలై 3 ప్రజా జ్యోతి** స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోను వీలైనంత త్వరగా అమలు చేయాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం సంబంధిత డీసీ భోగేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ప్రజలకు ఉపయోగపడే ఈ జీవో అమలును ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని వారు డీసీని కోరారు. ఈ సందర్భంగా డీసీ భోగేశ్వర్ సానుకూలంగా స్పందించి, జీవో అమలుకు సంబంధించిన అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణ, సుధీర్, అరుణ్, సందీప్, రాజేందర్, మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ అభివృద్ధికి ఎమ్మెల్యే కీలక వినతులు



**అల్వాల్ జూలై 3 ప్రజా జ్యోతి** అల్వాల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ భూముల పరిరక్షణ లక్ష్యంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం హైడ్రా కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అల్వాల్‌లో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన గ్రామకంఠం భూమిపై కొనసాగుతున్న కోర్టు స్టే అంశాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, ప్రజల భద్రత దృష్ట్యా ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే అదే గ్రామకంఠం ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అల్వాల్ జొన్నబండ పరిధిలోని యూఎల్‌సీ భూములు, సర్వే నంబర్లు 582, 583లోని 22–ఏ నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే ప్రాంతంలో నివసిస్తున్న వడ్డెర, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలకు జారీ అవుతున్న నోటీసుల అంశాన్ని కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, నిరుపేదలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అల్వాల్ నియోజకవర్గ ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, అభివృద్ధి పనుల వేగవంతమైన అమలే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సమర్పించిన వినతులపై హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# విద్యుత్తు సరఫరాలో అంతరాయం



**ఉప్పల్, జులై 3, (ప్రజా జ్యోతి)** చెట్ల కొమ్మల తొలగింపు మరియు నిర్వహణ పనుల కారణంగా, కింది ప్రాంతాలలో ఈ క్రింది సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది 1. 11 ఖు విజయపురి కాలనీ ఫీడర్ (ఉప్పల్ భగాయత్ సబ్‌స్టేషన్) సమయం: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: విజయపురి కాలనీ, సాయిబాబా కాలనీ, సాయిరామ్ నగర్ కాలనీ, న్యూ శాంతి నగర్, హనుమ సాయి నగర్, ఉప్పలమ్మ ఆలయ వీధి మరియు పరిసర ప్రాంతాలు. 2. 11 ఖు నవీణూ ఫీడర్ మయం: మధ్యాహ్నం 2:00 నుండి 2:30 వరకు ప్రభావిత ప్రాంతాలు: ఉప్పల్ భగాయత్, కాలభైరవ ఆలయ వీధి, గాయత్రీ నగర్, ఎచీ= వీధి, నారాయణ స్కూల్ వీధి, ూా+= ప్రాజెక్ట్స్ వీధి, ఆత్మ గౌరవ భవనాలు, శ్రీ చైతన్య కళాశాల, ఉప్పల్ భగాయత్ ఫేజ్–3 మరియు పరిసర ప్రాంతాలు. వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నాము. ఇట్టి విషయాలను బి కిరణ్ కుమార్ రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ ఆపరేషన్స్ తెలియజేశారు

# ఎన్ఆర్ఐ మహిళకు అత్తింటి ఆస్తిలో న్యాయం చేయాలంటూ నిరసన

మారేడ్‌పల్లిలో చిన్నారితో కలిసి ఆందోళన

భర్త మరణం తర్వాత ఇంట్లోకి రానివ్వడం లేదని ఆరోపణ



**బోయిన్ పల్లి, జూలై 3. (ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని మారేడ్‌పల్లి ప్రాంతంలో ఓ ఎన్ఆర్ఐ మహిళ తన చిన్నారితో కలిసి అత్తింటి ముందు నిరసన చేపట్టింది. భర్త మరణానంతరం తనను, తన కుమార్తెను కుటుంబ ఇంట్లోకి అనుమతించకుండా అడ్డుకుంటున్నారని, తన భర్త ఆస్తిలో చట్టబద్ధమైన హక్కును కూడా నిరాకరిస్తున్నారని ఆమె ఆరోపించింది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బాధితురాలి వివరాల ప్రకారం, ఆమె భర్త 2019లో అమెరికాలోని కాలిఫోర్నియాలో అనారోగ్యంతో మరణించారు. అప్పటి నుంచి అత్తింటి కుటుంబ సభ్యులు తమను ఇంట్లోకి రానివ్వకపోవడంతో పాటు, భర్త ఆస్తిలో తనకు మరియు తన కుమార్తెకు రావాల్సిన హక్కులను కూడా నిరాకరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తన కుమార్తె భవిష్యత్తు కోసం న్యాయం కోరుతూ ఈ నిరసన చేపట్టానని, సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తమకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై పూర్తి

# ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



**తలకొండపల్లి, జూలై03 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్లో ఈనెల 04 నుండి 12 వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరుతూ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ విన్నవించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలకొండపల్లిలో జూలై 04న ప్రారంభంకానున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని వినయపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ పి.సి.సి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డి.సి.సి జిల్లా ఉపాధ్యకులు భూపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యకులు విజయ్ కుమార్ రెడ్డి, యాట నరసింహ, పట్టణ అధ్యకులు రాహుల్, సీనియర్ నాయకులు సురభి వెంకటేశ్వర్ రావు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 27 రోజుల్లోనే హౌస్ బ్రేక్ మిస్టరీ ఛేదించిన అల్వాల్ పోలీసులు

ముగ్గురి అరెస్టు.. 20 లక్షల 20 వేలు స్వాధీనం




**అల్వాల్, జూలై 3 (ప్రజాజ్యోతి):** అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెల జరిగిన హౌస్ బ్రేక్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.20.20 లక్షల విలువైన 13.4 తులాల బంగారు ఆభరణాలు, 330 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను శుక్రవారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బేగంపేట్ ఏసీపీ పి. గోపాలకృష్ణమూర్తి వెల్లడించారు. అల్వాల్‌కు చెందిన మేదిశెట్టి శ్యామ్‌రావు దంపతులు జూన్ 3న ఇంటికి తాళం వేసి మెదక్‌కు వెళ్లగా, జూన్ 27న తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు, బీరువా పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో ఇంటికి ఎదురుగా ఉన్న అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న కొల్లి లోవరాజు (38) ఇంట్లో ఎవరూ లేరని గమనించి చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం చోరీ చేసిన బంగారం, వెండి వస్తువులను పాపనీ రాజు (45), మైలారం మహేశ్‌చారి (46)లకు విక్రయించినట్లు నిర్ధారించారు. ముగ్గురినీ అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ పర్యవేక్షణలో, బేగంపేట్ ఏసీపీ పి. గోపాలకృష్ణమూర్తి, అల్వాల్ సీఐ ఎ. ప్రశాంత్ ఆధ్వర్యంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. వీరబాబు, ఎస్ఐలు కె. చంద్రశేఖర్, ఎ. మల్లేష్, నేర విభాగం సిబ్బంది సమన్వయంతో కేసును ఛేదించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన ఆభరణాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచాలని, గృహ సేవకులు, వాచ్‌మెన్ల వివరాలను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని పోలీసులు సూచించారు.

# కాలే'పై భగ్గుమన్న కాంగ్రెస్

గాంధీభవన్‌లో ధర్నా.. చిత్రపట దహనం



**చేవెళ్ల జూలై 03(ప్రజా జ్యోతి):** నవాబ్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి వ్యవహారం పార్టీలో తీవ్ర దుమారం రేపింది. పార్టీ కోసం మూడు దశాబ్దాలుగా కష్టపడిన నాయకుడిని పక్కనపెట్టి ఇటీవల పార్టీలో చేరిన వ్యక్తికి మండల అధ్యక్ష పదవి అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ నవాబ్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కాలే యాదయ్యపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ 'కాలే యాదయ్య హటావో.. కాంగ్రెస్ బచావో', 'సేవ్ కాంగ్రెస్' అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిత్రపటాన్ని దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ..మే 12న తిమ్మిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సామ వెంకట్‌రెడ్డికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీ కష్టకాలంలోనూ జెండా మోసిన నాయకుడికి ఇప్పుడు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టి వేధింపులకు గురిచేసిన వారే ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి కీలక పదవులు దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మాజీ బీఆర్ఎస్ నాయకుడికి ఇప్పటికే గుడిమల్కాపూర్ డైరెక్టర్ పదవి ఇవ్వడంతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి కూడా కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ వ్యవహారం వెనుక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఒత్తిడి ఉందని విమర్శించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలను గుర్తించి పదవులు ఇవ్వాలని, అధికారాల కోసం పార్టీలు మారే వారికి కీలక బాధ్యతలు అప్పగించవద్దని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు 'ఎస్ఐఆర్' పై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి, జూలై03 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో 18వ పిఎస్ లోని ప్రజలకు సార్ పై ఎన్యూమరేషన్ ఫారాల వివరాలను గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సర్' ప్రక్రియను విజయవంతం చేయడంలో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు తమ సరైన వివరాలతో ఫారాలను పూర్తి చేయాలని సూచించారు.'సర్' లో ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిచేసుకోవడం, కొత్తగా అర్హత పొందిన వారు తమ పేర్లు నమోదు చేసుకోవడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, వివరాల్లో మార్పులు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అవగాహన కల్పించారు. ప్రజలు అధికారులకు అవసరమైన వివరాలు అందించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్ ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డిగ్రీ కృష్ణ, ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్ ,తలకొండపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు ,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్ గ్రామ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ క్వాలిటీ కేర్ కార్యకలాపాలు ప్రారంభం




**హైదరాబాద్, జూలై 03 (ప్రజా జ్యోతి) :** ఆస్టర్ డీఎం హెల్త్ కేర్, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ విలీనం పూర్తికావడంతో ఏర్పడిన ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ జూలై 1 నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించిందని ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ విలీనంతో ఆస్టర్ డీఎం, కేర్ హాస్పిటల్స్, ఎవరకేర్, కిమ్స్ హెల్త్ ఒకే గొడుగు కిందకు వచ్చాయన్నారు. సంస్థకు డా.అజాద్ మూపెన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, వరుణ్ ఖన్నా మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ సీఈఓగా కొనసాగనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 28 నగరాల్లో 39 ఆసుపత్రులు, 10,600కు పైగా పడకలతో సేవలందిస్తున్న ఆస్టర్ క్వాలిటీ కేర్, మెట్రో నగరాలతో పాటు టియర్–2, టియర్–3 నగరాలకు అత్యాధునిక వైద్య సేవలను విస్తరించనుందని తెలిపారు. భవిష్యత్‌లో గామా నైఫ్, జాప్ స్టీరియోటాక్టిక్ రేడియోసర్జరీ వ్యవస్థలు, 10 రోబోటిక్ శస్త్రచికిత్స యంత్రాలు, 12 కొత్త లైనాక్ రేడియేషన్ థెరపీ యంత్రాల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపారు. భవిష్యత్ లో మొత్తం పడకల సంఖ్యను 15 వేలకుపైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రస్తుతం సంస్థలో 45 వేలకుపైగా వైద్యులు, నర్సులు, ఇతర ఆరోగ్య సేవల నిపుణులు పనిచేస్తున్నట్లు తెలిపారు.

# ఉప్పల్లో పోలీస్ స్టేషన్ పరిధిలో మందుబాబుల ఆటకట్టు

ఈ పెట్టి కేసుల్లో 44 మంది జరిమానా

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

శాంతిభద్రతలకు సహకరించాలని ఉప్పల్ పోలీసుల విజ్ఞప్తి.



**ఉప్పల్, జులై 3( ప్రజా జ్యోతి ):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం, గొడవలకు పాల్పడడం, చిన్న చిన్న వివాదాలు సంబంధించి పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన 44 ఈ– పెట్టిట కేసులను ఈరోజు 26 మంది నీ కోర్టులో ప్రవేశపెట్టి వారిచే జరిమానాలు కట్టించడం జరిగింది. చిన్న కారణాలతో గొడవలకు దిగి పోలీస్ కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్తులో ఇబ్బంది ఎదుర్కోవద్దని ఉప్పల్ పోలీసులు ప్రజలకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకళా పాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పబ్లిక్ టాయిలెట్ స్థలంపై నిర్మాణానికి బ్రేక్



**అల్వాల్, జూలై 3 ప్రజా జ్యోతి** టెంపుల్ అల్వాల్‌లోని హెచ్.నెం. 1-9-62/5 ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టినట్లు తేలడంతో, సంబంధిత బిల్డింగ్ అనుమతులను మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ రద్దు చేశారు. తప్పుడు వివరాలు, అసంపూర్ణ పత్రాల ఆధారంగా అనుమతులు పొందినట్లు విచారణలో నిర్ధారణ కావడంతో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. టీపీసీసీ ప్రతినిధి ఏ. అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టగా, వివాదాస్పదమైన 420 గజాల స్థలం గ్రామకంఠం భూమిగా నమోదై ఉందని గుర్తించారు. గతంలో అక్కడ ప్రజా మరుగుదొడ్లు, ప్రభుత్వ హ్యాండ్ పంపు ఉన్నట్లు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్, మండల సర్వేయర్ మ్యాప్, పాత ఫొటోలు తదితర ఆధారాలు వెల్లడించాయి. ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్‌లో పశ్చిమ సరిహద్దులో ప్రజా మరుగుదొడ్డి (కూల్చివేయబడింది) అని స్పష్టంగా నమోదై ఉండటం విచారణలో కీలక ఆధారంగా నిలిచింది. విచారణ సందర్భంగా దరఖాస్తుదారులు 2016కు ముందు నాటి టైటిల్ పత్రాలు సమర్పించలేదని, 1968 నాటి లింక్ డాక్యుమెంట్ కూడా స్పష్టమైన యాజమాన్యాన్ని నిరూపించలేదని అధికారులు పేర్కొన్నారు. అలాగే 1979 నాటి కోర్టు తీర్పు ప్రకారం భూమి విస్తీర్ణం 3.20 గుంటలుగా ఉండగా, దానికి సంబంధించిన పూర్తి ధ్రువీకరణ లేకుండానే హక్కు కోరినట్లు గుర్తించారు. దీంతో ఆర్డర్ నెం. 145/పూా/జ02/వీఎిఱ్గశీఅవ/వీవీజ/2026, తేదీ 30-06-2026 ప్రకారం 2025 మార్చి 29న జారీ చేసిన వర్క్ కమెన్స్‌మెంట్ లెటర్‌తో పాటు, 2026 ఫిబ్రవరి 11న మంజూరైన రివిజన్ బిల్డింగ్ పర్మిషన్‌ను రద్దు చేస్తూ మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కూడా ఆదేశించారు. ఫిర్యాదుపై స్పందించి ప్రభుత్వ భూమిని పరిరక్షించేలా చర్యలు తీసుకున్న మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై ఇదే తరహాలో కఠిన చర్యలు కొనసాగించాలని వారు కోరారు.

# ఈనెల 12న కేజీబీవీలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష

**జిల్లా విద్యాధికారి ఎండి అబ్దుల్ ఘని**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 3 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో ఎంపిక చేయబడిన మూడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ వికారాబాద్, దోమ, కోడంగల్)లో యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశాల కోసం ఈ నెల 12వ తేదీన 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.డి. అబ్దుల్ ఘని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఆరవ తరగతి నుండే జాతీయ స్థాయి పోటీ పరీక్షలు అయిన జేఈఈ, నీట్, క్లాట్ వంటి పరీక్షలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు. విద్యార్థులకు మంచి హాస్టల్ వసతి, నాణ్యమైన బోధనతో పాటు ఎస్ఓపీ ప్రమాణాలతో రుచికరమైన భోజనం అందించబడుతుందని చెప్పారు. అదనంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, వర్క్‌బుక్స్, ఏకరూప దుస్తులు, దుప్పట్లు వంటి అవసరమైన సదుపాయాలు కల్పించబడతాయని వివరించారు. అకాడమిక్ విద్యతో పాటు యోగ, కరాటే, క్రీడలు, ప్రయోగశాల సదుపాయాలు, గ్రంథాలయం, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌, అలాగే టైలరింగ్, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి నైపుణ్యాభివృద్ధి కోర్సులు కూడా విద్యార్థులకు అందించబడతాయని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత కేజీబీవీ కేంద్రాలలో స్పెషల్ ఆఫీసర్లను సంప్రదించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: మున్సిపల్ చైర్ పర్సన్



**పరిగి, జూలై 03 (ప్రజాజ్యోతి):** వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. శుక్రవారం 16వ వార్డు శాంతినగర్ కాలనీలో పారిశుధ్య పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. వాన నీరు నిలవకుండా మట్టితో చదును చేయించారు. వాననీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాలనీవాసులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజేందర్ మున్సిపల్ సిబ్బంది తోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్**



**బషీరాబాద్ జులై 3 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కొర్వి చెడ్ గని గ్రామానికి చెందిన వడ్డే తిరుపతి కుమార్తె వివాహ వేడుకలు స్థానిక గుర్రాల అనంతమ్మ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బషీరాబాద్ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్యం జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బంధువులు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు, పాల్గొని నూత దంపతులకు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పవన్ ఠాకూర్, మాజీ ఎంపిటిసి వడ్డే శ్రీనివాస్, మాజీ వైసీ ఎంపీపీ ఉల్లప్ప మాజీ ఎంపిటిసి నరేష్ చౌహాన్, మాజీ వార్డ్ మెంబర్ రాము నాయక్, చందర్, సత్యానందం, రాఘవేందర్, అనంతయ్య, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి రామస్వామి ఆలయం హుండీ లెక్కింపులో రూ.54,193 ఆదాయం..



**యాలాల ,(జూలై 03) ప్రజా జ్యోతి** మండలంలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ ద్వారా మొత్తం రూ.54,193 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.
దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి శేఖర్ గౌడ్ పర్యవేక్షణలో,ఆలయ ఇంచార్జ్ ఈవో శాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు జ్యోతి రామారావు,అర్చకులు వదిరాజ్ జోషి,సిబ్బంది ఇతర పరిశీలకుల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఇంచార్జ్ ఈవో శాంత్ కుమార్ మాట్లాడుతూ,భక్తులు సమర్పించిన కానుకల ద్వారా వచ్చిన ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని తెలిపారు. దేవాలయ మౌలిక వసతుల మెరుగుదలతో పాటు భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులను ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# డీజీపీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సైబరాబాద్ పోలీసు అధికారులు

**డ్రగ్స్ నిర్మూలనలో సైబరాబాద్ పోలీసుల పనితీరుకు డీజీపీ ప్రశంసలు**



**శేరిలింగంపల్లి,జూలై 03 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ రాష్ట్రంలోని అన్ని యూనిట్ల అధికారులు,పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలతో రాష్ట్ర డీజీపీ సి వి ఆనంద్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శాంతిభద్రతలు, నేర నియంత్రణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజలకు చేరువైన పోలీసింగ్‌పై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రమేష్ రెడ్డి సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు తదితర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా సిసిఈఎన్ఎస్, ఈ-సాక్ష్య వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను పూర్తి స్థాయిలో అమలు చేసి,ప్రతి కేసులో డిజిటల్ ఆధారాలను సమర్థవంతంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా సైబరాబాద్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన ఆపరేషన్లు, నేర నియంత్రణ చర్యలు, విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలపై వివరించారు. డ్రగ్స్ నిర్మూలనలో సైబరాబాద్ పోలీసులు సాధిస్తున్న ఫలితాలను డీజీపీ అభినందించారు. ఈ సమావేశంలో కమిషనర్‌తో పాటు కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు..

# చేవెళ్లలో పాస్టర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి**

**5 మండలాల పాస్టర్ల ఐక్యతకు కొత్త వేదిక**



**మొయినాబాద్: జూలై 03 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల పాస్టర్ల సమన్వయం, సేవా కార్యక్రమాల నిర్వహణకు ఉద్దేశించి చేవెళ్లలో పాస్టర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం చేవెళ్ల నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డప్పు రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... సమాజంలో శాంతి, సామరస్యం, సేవా భావాన్ని పెంపొందించడంలో పాస్టర్ల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఐదు మండలాల పాస్టర్ల మధ్య సమన్వయం పెంపొందించడం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టడం కోసం ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, విశ్వాసులు పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు,

# కొత్తపల్లిలో మంచినీటి సమస్యపై పరిశీలించిన డి ఎల్ పి ఓ

**ప్రజలు భయాందోళన చెందొద్దు స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా జిల్లా అధికారి సంధ్యారాణి**





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 03 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం జరిగిన మిషన్ భగీరథ మంచినీటిలో కలుషితమైన కోడి ఈకలు,పెద్ద పెద్ద పురుగులతో కూడిన మంచినీటిని చూసి గ్రామస్తులు ఆందోళన చందడంతో ఇట్టి విషయం పైన ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ద్వారా వచ్చిన కథనాల ప్రకారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సంధ్యారాణి,చౌడాపూర్ మండల ఇన్చార్జి ఎం పి ఓ శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ మంచినీటి సమస్యపై పర్యవేక్షించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇకపై ప్రజలకు సురక్షితమైన త్రాగు నీటిని అందేలా చూస్తానని ఆదేశించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో రికార్డులు పరిశీలించి అక్కడున్న సమస్యల గురించి గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ ని పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్, గ్రామ వార్డు మెంబర్లు కటికే యాదిలాల్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**దోమ జూలై 03 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన వేపూరి రామయ్య గురువారం రోజు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు గుండాల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.రామచంద్రారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com